వాడవాడలా త్రివర్ణపతాక రెపరెపలు

- ఘనంగా గణతంత్ర వేడుకలు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- స్వీట్లు పంపిణీ చేసిన విద్యార్థులు

మంగళగిరి: మంగళగిరి నియోజకవర్గంలో గణతంత్ర వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్పొరేషన్ కార్యాలయంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త గంజి చిరంజీవిలు మహాత్మా గాంధీ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ జెండా ఎగురవేసి గణతంత్ర దినోత్సవం గురించి వివరించారు. అనంతరం ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కమిషనర్ వి నిర్మల్‌కుమార్, అడిషనల్ కమిషనర్ హేమమాలిని, డిప్యూటీ కమిషనర్ బి శివారెడ్డి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్ యార్డులో...
పట్టణంలోని మార్కెట్ యార్డులో జరిగిన గణతంత్ర వేడుకలలో యార్డు చైర్‌పర్సన్ మునగాల భాగ్యలక్ష్మి జాతీయ జెండా ఎగురవేశారు. పార్టీ నాయకులు మునగాల మల్లేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ కార్యాలయంలో...
ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. జాతీయ జెండాను ఎగురవేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రతినిధులు ఇసునూరి చక్రవర్తి, గాజుల శ్రీనివాసరావు, అందె మురళి, పారేపల్లి నిరంజన్ గుప్తా, మున్నంగి వివేకానందరెడ్డి, వడ్లమూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ...
బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన వేడుకలలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేశన శంకరరావు జాతీయ జెండా ఎగురవేశారు. ప్రతినిధులు పారేపల్లి మహేష్, దానా గౌడ్, వుడతా శ్రీను, తిరువీధుల కిరణ్, ఆలా శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ రైట్స్ అండ్ యాక్ట్స్ కార్యాలయంలో
పట్టణంలో ఎస్సీ, ఎస్టీ రైట్స్ అండ్ యాక్ట్స్ కార్యాలయంలో జరిగిన వేడుకలలో కారుమంచి రామారావు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో గరికముక్కు డేవిడ్, దేవరకొండ బాబు, బూసి గోవింద రాజు, ఉప్పు స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో..
మండలంలోని నీరుకొండ గ్రామంలో ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. యూనివర్సిటీ వీసీ డాక్టర్ మనోజ్‌కుమార్ అరోరా జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. రిజిస్ట్రార్ డాక్టర్ కల్లూరి వినాయక్, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మల ఇంగ్లీషు మీడియం స్కూలులో...
నగర పరిధిలోని ఆత్మకూరు జాతీయ రహదారి వెంటకల నిర్మల ఫార్మసీ కళాశాలలో జరిగిన గణతంత్ర వేడుకలలో ప్రిన్సిపల్ సిస్టర్ జ్ఞానసుందరి జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

బీజేపీ కార్యాలయంలో...
పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకలలో పార్టీ నాయకులు బిట్రా శివన్నారాయణ, పంచుమర్తి ప్రసాద్, జగ్గారపు శ్రీనివాసరావులు జాతీయ జెండాను ఎగురవేసి మిఠాయిలు పంపిణీ చేశారు. నాయకులు టంకసాల ఈశ్వర్, తులిమిల్లి శ్రీనివాసరావు, కోవెలకార రాజేష్ పాల్గొన్నారు.

గ్రంథాలయ పరిషత్ కార్యాలయంలో...
పట్టణంలోని గ్రంథాలయ పరిషత్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకలలో పౌర గ్రంథాలయ సంచాలకులు ఎంఆర్ ప్రసన్నకుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ శాఖ అధికారులు షేక్ పీర్ అహ్మద్, సీహెచ్ దీక్షితులు, రవి కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



పారిశుద్ధ్య కార్మికులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ మురుగుడు, సమన్వయకర్త చిరంజీవి

పోస్టాఫీసు కార్యాలయంలో..
పట్టణంలోని పోస్టాఫీసు కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకలలో పోస్టుమాస్టర్ నరసింహారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పోస్టల్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తాడేపల్లిరూరల్: తాడేపల్లి పట్టణ, రూరల్, దుగ్గిరాల మండల వ్యాప్తంగా శుక్రవారం పలు ప్రాంతాల్లో 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. దుగ్గిరాలలోని డాక్టర్ కెఆర్‌ఆర్‌ఎం డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ కొత్త గిరిధరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో దోస్త్ అధ్యక్షులు మిక్కిలినేని గాంధీ, జంపాల సుబ్బారావు, దోస్త్ కార్యదర్శి గద్దె వాసు, అధ్యాపకులు వై.పూర్ణచంద్రరావు, సరళాదేవి, విజయ్‌కృష్ణ, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి బి.రాంబాబు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో...
దుగ్గిరాలలో బీజేపీ ఆధ్వర్యాన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షులు డి.వెంకటశివాజీ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

రేవేంద్రపాడులో....
రేవేంద్రపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గణతంత్ర వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పూర్వ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె.వియన్నారావు విచ్చేసి జెండాను ఆవిష్కరించారు. పాఠశాల ఆవరణలో 1983–84 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన భారతరత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.చంద్రశేఖర్ మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పి.మేరమ్మ, విగ్రహదాత, పూర్వ విద్యార్థి ఎ.మురళి మోజేష్, చిలువూరు సర్పంచ్ శేషగిరి, పూర్వ విద్యార్థులు భావన శ్రీనివాసరావు, లోకం దుర్గారావు, లింగనేని శివయ్య, రామారావు, హైమావతి, వినత, గిరిజ, అన్నపూర్ణ, పిలోమియా, రాజారావు, ధనరెడ్డి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడిలో.....
దుగ్గిరాల మండలం చింతలపూడి గ్రామంలో ప్రియదర్శిని మహిళా కళాశాలలో వేడుకలను వైభవంగా నిర్వహించారు. కళాశాల సెక్రటరి చందు విజయలక్ష్మి మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తాడివాడ రాఘవేంద్ర విష్ణు మాట్లాడారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. పలు విభాగాధిపతులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆక్వా డెవిల్స్ ఆధ్వర్యంలో....
ఎంటిఎంసి పరిధిలోని అమరావతి కరకట్ట వెంబడి ఉన్న ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ బీసీసీఐ ఉపాధ్యక్షులు గోకరాజు గంగరాజు విచ్చేసి జెండాను ఎగురవేశారు. మాజీ సైనికులు గోపాలం సాంబశివరావు, అసోసియేషన్ ఉపాధ్యక్షులు రామకృష్ణ, కార్యదర్శి మందపాటి నరసరాజు, శివానందామాశ్రమం స్వామిజి, కార్యవర్గ సభ్యులు కర్రి సాంబయ్య, ఉమా మహేశ్వరరెడ్డి, నాదెళ్ల రాఘవరావు, ఎ.రామిరెడ్డి, యు.వెంకటరెడ్డి, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిరూరల్: 75వ గణతంత్ర వేడుకలను శుక్రవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సంస్థ ఎండీ అంబేడ్కర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈడీ నాగరాజు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విజయకీలాద్రిపై...
తాడేపల్లి పట్టణ పరిధిలోని సీతానగరం విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై గణతంత్ర వేడుకలను నిర్వహించారు. జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆశ్రమ నిర్వాహకులు పురాణం వెంకటాచార్యులు జెండా వందనం చేశారు. కార్యక్రమంలో విజయకీలాద్రి అర్చక బృందం, వేద విద్యార్థులు, మధుసూదనాచార్యులు పాల్గొన్నారు.

తుమ్మపూడిలో.....
దుగ్గిరాల మండల పరిధిలోని తుమ్మపూడిలోని మార్తా కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఆవరణలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెనాలి యూరే మినిస్ట్రీస్ అధినేత బిషప్ కత్తెర సుధీకర్‌కుమార్ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. మార్తా కాలేజి ప్రిన్సిపల్ ఆదిలక్ష్మి, లెక్చరర్ సౌజన్య, పీఆర్‌వో హనుమంతరావు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మేడికొండూరు: మండలంలో గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. తహసీల్దారు కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, పోలీసుస్టేషన్, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. డోకిపర్రు గ్రామ సచివాలయంలో గణతంత్ర వేడుకల్లో ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ కందుల సిద్దయ్య, గ్రామ సర్పంచ్ కె.సాంబ్రాజ్యం, గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు. మండలపరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీపీ మన్నవ స్వప్న మాట్లాడుతూ డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో తహసీల్దారు శ్రీనివాసశర్మ, ఎంపీడీవో ప్రభాకరరావు, మండలపరిధిలోని గ్రామ సచివాలయ సిబ్బంది, ప్రభుత్వ పాఠశాలల సిబ్బంది, విద్యార్థులు వేడుకల్లో పాల్గొన్నారు.

తాడికొండ: వాడవాడలా ఘనంగా గణతంత్ర వేడుకల సంబరాలు అంబరాన్నంటాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి సందేశాన్నందించారు. రాయపూడి విద్యుత్ భవన్‌లో ఏపీసీపీడీసీఎల్ ఆధ్వర్యంలో నిర్వహించిన 75వ రాజ్యాంగ వేడుకల సందర్భంగా సీఆర్‌డీఏ ఎస్‌ఈ పత్తిపాటి విజయ్‌కుమార్ జాతీయ పతాకం ఆవిష్కరించి సందేశం అందించారు. కార్యక్రమంలో ఈఈ సీహెచ్ రాంబొట్ల, ఎస్‌ఏవో అజయ్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు. తాడికొండ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఆత్తోట దీప్తి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జీవీఎస్ ఫణీంద్రబాబు, పోలీస్‌స్టేషన్‌లో సీఐ ప్రభాకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీవో శ్రీ మన్నారాయణ, తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో సీఐ ఆనందరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో సిబ్బంది పాల్గొన్నారు.

వీఐటీలో...
తుళ్లూరు మండలం ఐనవోలు వీఐటీ-ఏపీ విశ్వవిద్యాలయంలో 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎనర్జీ టెక్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ బొర్రా కిషోర్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఉత్తమ సేవలందించిన ఎన్‌డీఆర్‌ఎఫ్, మున్సిపల్, వైద్య సిబ్బంది సత్కరించి ఒక్కొక్కరికి రూ.25వేల చొప్పున పారితోషికం అందజేశారు. వీఐటీ- ఏపీ వీసీ డాక్టర్ ఎస్‌వీ కోటారెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి, స్టూడెంట్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎస్‌కె ఖాదిర్ బాషా, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఫిరంగిపురం: ఎందరో వీరుల త్యాగఫలమే గణతంత్ర దినోత్సవం అని జెడ్పీటీసీ సభ్యురాలు డి. కత్తిరేణమ్మ, ఎంపీపీ షేక్.షహేలానర్గీస్‌లు అన్నారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో శుక్రవారం 75వ గణతంత్ర వేడుకలు నిర్వహించారు. జాతీయ జెండాను ఎగురవేసి గాంధీ, డాక్టర్ అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో విలియమ్స్, ఈవోపీఆర్డీ నిర్మలాలక్ష్మి, ఎంపీటీసీలు అనూరాధ, జోస్‌ఫిన్, చిట్టా బాపూజీరెడ్డి, షేక్ సలీం, కోఆప్షన్ మెంబర్ షేక్ మహబూబ్ సుభాని అధికారులు పాల్గొన్నారు. తహసీల్దార్ పద్మనాభుడు జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ చల్లా కిషోర్ జెండాను ఎగురవేసి సిబ్బందితో గౌరవవందనం చేశారు. రైటర్ దాసు పాల్గొన్నారు. బీజేపీ కార్యాలయంవద్ద జెండాను పార్టీ మండల అధ్యక్షుడు వి.హరిబాబు ఎగురవేశారు. జి.చంద్రశేఖర్, డి.వీరారెడ్డి, సుబ్బారావు, శ్రీనివాసరావు, ఆర్.నారాయణ పాల్గొన్నారు. నుదురుపాడు ఎంపీపీ పాఠశాలలో పాఠశాల చైర్మన్ జనాబ్ షేక్.మస్తాన్‌వలి జెండాను ఎగురవేశారు. వేములూరిపాడు సచివాలయంలో సర్పంచ్ కె.చిన్న, ఆనంద్‌ల ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. కార్యదర్శిలు ఏకే.బాబు, బి.మధు పాల్గొన్నారు.

ఏపీఎస్పీ బెటాలియన్‌లో...
మంగళగిరి: నగర పరిధిలోని ఏపీఎస్పీ ఆరో బెటాలియన్‌లో శుక్రవారం గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ కెఎస్‌ఎస్‌వీ సుబ్బారెడ్డి మహాత్మాగాంధీ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ జెండాను ఎగురవేసి సందేశాన్నిచ్చారు. కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ ఈఎస్ సాయిప్రసాద్, అసిస్టెంట్ కమాండెంట్లు దేవానంద్, మల్లికార్జునరావు, మురళీకృష్ణ, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



గాంధీ, అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న కమాండెంట్ సుబ్బారెడ్డి తదితరులు



తాడికొండ ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో అత్తోట దీప్తి



తాడికొండలో విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేస్తున్న డాక్టర్ యర్రా నాగేశ్వరరావు, సాయి ప్రసాద్



అంబేడ్కర్, గాంధీ చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ కత్తిరేణమ్మ, ఎంపీపీ షహేలానర్గీస్‌లు



జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎం.డి.అంబేడ్కర్



గ్రామ సచివాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న జెడ్పీటీసీ కందుల సిద్ధయ్య



ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు



చినకాకాని వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో జాతీయ జెండా ఎగురవేస్తున్న అధికారులు



కొత్త రఘురామయ్య మెమోరియల్ డిగ్రీ కళాశాలలో జెండా వందనం చేస్తున్న విద్యార్థులు



రేవేంద్రపాడులో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు

క్లుప్తంగా

స్టేట్ టీచర్స్ యూనియన్ భవనానికి శంకుస్థాపన



తాడేపల్లిరూరల్: దుగ్గిరాలలో నూతనంగా నిర్మించే ఎస్టీయూ భవనానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. పంచాయతీ సర్పంచ్ బాణావత్ కుషీ భాయి ఆధ్వర్యంలో పంచాయతీలో తీర్మానం చేసి యూనియన్ భవనానికి స్థలం కేటాయించారు. ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఎల్ సాయిశ్రీనివాస్, గంజి చిరంజీవి సతీమణి రాధ, ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణ, సర్పంచ్ కుషీ బాయి దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఎల్ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ దుగ్గిరాలలో భవనం నిర్మించుకోవడానికి పంచాయతీలో తీర్మానం చేసి స్థలం కేటాయించినందుకు సర్పంచ్ కుషీబాయి, ఎంపీడీఓ వీరయ్య, ఇతర అధికారులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎస్‌కె నాగూర్‌బాయి, ఎంఈఓ-2 కె.లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్ నాయక్, వార్డు సభ్యులు ఆత్మకూరు నాగేశ్వరరావు, ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ తిమ్మన్న, రాష్ట్ర పూర్వ అధ్యక్షులు సీహెచ్ జోసెఫ్ సుధీర్‌బాబు, గుంటూరు జిల్లా అధ్యక్షులు డి.పెదబాబు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎస్.రామచంద్రయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ అంబరీష్, రాష్ట్ర కార్యదర్శి కె.జోజప్ప, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు వి.ప్రసాద్‌రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.వి.సుబ్బారావు, దుగ్గిరాల మండల శాఖ అధ్యక్షులు ఉన్నం ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎం.మోహన్‌కృష్ణ, తెనాలి ఏరియా కార్యదర్శి డి.వి. సుబ్బారావు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బైక్ ర్యాలీ



తాడేపల్లిరూరల్: కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రాతూరులో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యాన శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఏపీ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు జెండా ఊపి బైక్ ర్యాలీ ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ నరేంద్ర మోదీ నాయకత్వాన కేంద్రంలో అధికారంలో వచ్చిన బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా రైతాంగాన్ని ఇబ్బందులకు గురిచేస్తోందని అ న్నారు. వ్యవసాయ రంగంలో నష్టాల ఊబిలో కూ రుకుపోతున్న రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఉపాధి కూలీలను ఆదుకోవాలని, ఆహార భద్రత చట్టాన్ని కేంద్రం వెంటనే అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశా రు. ర్యాలీలో ఏపీ రైతు సంఘం తాడేపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు మోదుగుల శ్రీనివాసరెడ్డి, కాజా వెంకటేశ్వరరావు, రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

అడిషనల్ కమిషనర్ బదిలీ

మంగళగిరి: మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్న కె హేమమాలిని బదిలీ అయ్యారు. ఆమె నూజివీడు మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ కాగా ఆమె స్థానంలో కృష్ణా జిల్లా తాడిగడప మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్ ప్రకాశరావు మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్‌గా నియమిస్తూ ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కార్పొరేషన్ సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తున్న పి శ్రీనివాసరావు రాయచోటి మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు.

చర్చి నిర్మాణానికి శంకుస్థాపన

మేడికొండూరు: మండల పరిధిలోని పేరేచర్ల లక్ష్మీనరసింహ కాలనీలో నూతనంగా నిర్మించనున్న ఏఈఎల్సీ చర్చి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రెవరెండ్ ఫాదర్ ఎస్.జె.బాబూరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పేరేచర్ల సంఘ కాపరి ఎం.ప్రకాష్‌రావు, పలువురు ఫాదర్లు, సంఘస్తులు పాల్గొన్నారు.

వైభవంగా పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ట

మంగళగిరి: పట్టణంలోని పార్కు రోడ్డు పోలేరమ్మ అమ్మ వారి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠామహోత్సవం నిర్వహించారు. అమ్మ వారి విగ్రహ ప్రతిష్ఠామహోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి ప్రసాదాలు ఏర్పాటు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం నిర్వాహకులు భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు.

విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు

గుడ్ మార్నింగ్ కార్యక్రమంలో సమన్వయకర్త గంజి చిరంజీవి

మంగళగిరి: పేదరిక నిర్మూలన జరిగి సమాజం అభివృద్ధి చెందాలంటే పేదలకు ఉచితంగా నాణ్యమైన విద్య, వైద్యం అందినప్పుడే సాధ్యమని నమ్మిన నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆయా రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త గంజి చిరంజీవి అన్నారు. గుడ్ మార్నింగ్ మంగళగిరి కార్యక్రమంలో భాగంగా ఐదో రోజు శుక్రవారం పట్టణంలోని ఒకటో వార్డు పార్వేట మండపం నుంచి ప్రారంభించి గడప గడపకు వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేశారు. చిరంజీవి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై పార్టీ నాయకులకు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. రాష్ట్రంలోని బడుగు బలహీనవర్గాల అభివృద్ధే లక్ష్యంగా పరిపాలన కొనసాగుతుందన్నారు. ప్రస్తుతం ఇంటి వద్దకే వస్తున్న పాలన సంక్షేమ పథకాలు తిరిగి అలాగే కొనసాగాలంటే రానున్న ఎన్నికలలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై వుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ మునగాల భాగ్యలక్ష్మి, పార్టీ నాయకులు మునగాల మల్లేశ్వరరావు, ఫిరోజ్, మల్లవరపు సుధారాణి, మలక్‌బాబు, బేతపూడి నరసయ్య, వల్లంశెట్టి విజయ్, తోట శ్రీనివాసరావు, రంగిశెట్టి లక్ష్మి, రంగిశెట్టి పెద్దబ్బాయి, వందనం, చింతక్రింది సాయి తదితరులు పాల్గొన్నారు.



గుడ్ మార్నింగ్ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ సమన్వయకర్త గంజి చిరంజీవి, పార్టీ నాయకులు

నేడు విద్యుత్ సరఫరానిలిపివేత

తాడేపల్లిరూరల్: తాడేపల్లి రూరల్ ప్రాంతాల్లో విద్యుత్ లేన్ల అత్యవసర మరమ్మతుల నిమిత్తం శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ డీఈఈ అక్కల సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాడేపల్లి మండల పరిధిలోని విజయవాడ క్లబ్ కరకట్ట నుంచి గుర్రపుశాల వరకు, బైపాస్ రోడ్‌లోని రెడ్డి టీ స్టాల్, గవర్నమెంట్ ఆఫీస్ వరకు ఉన్న ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ లేన్ల అత్యవసర మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, విద్యుత్ వినియోగదారులకు సహకరించాలని కోరారు.

తాడేపల్లిరూరల్: తాడేపల్లి రూరల్ ప్రాంతలోని కుంచనపల్లిలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ డీఈఈ అక్కల సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాడేపల్లి మండల పరిధిలోని కుంచనపల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లో ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ లైన్‌ల అత్యవసర మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, విద్యుత్ వినియోగదారులకు సహకరించాలని కోరారు.









